ములుగు రూరల్ : బొడ్రాయి వద్ద వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

మంగపేట: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలో ఎస్సై రవికుమార్

వాజేడు: ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్సై వెంకటేశ్వరరావు

గోవిందరావుపేట: పస్రాలో జమ్మిచెట్టు వద్ద పూజలు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు పూజలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శమీ మైదానంలో రావణవధ కార్యక్రమాన్ని దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. శమీ మైదానం గ్యాలరీలో అర్చకులు ఎల్లా ప్రగడ రాధాకృష్ణ శర్మ, సుదర్శన్ శర్మ, రాజ్‌కుమార్ పూజలు చేసి పండుగ ప్రత్యేకతను వివరించారు. అనంతరం రావణవధ కార్యక్రమాన్ని చేపట్టారు. 35 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేసిన ప్రతిమను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు, సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి నిప్పంటించారు.

రావణ ప్రతిమకు నిప్పంటిస్తున్న లక్ష్మీనర్సింహారావు, సీఐ,ఎస్సైలు

హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ

ములుగురూరల్, అక్టోబర్ 24: ములుగులోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో దసరా పండుగ సందర్భంగా ఆయుధపూజ నిర్వహించారు. ఎస్పీ గౌష్‌ఆలం, ఏఎస్పీ సదానందం, ఓఎస్టీ అశోక్‌కుమార్, ఏఎస్పీ సంకీర్త్, పోలీస్ అధికారులు తుపాకులు, వాహనాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, సీఐ మేకల రంజిత్‌కుమార్, సిబ్బంది సతీశ్, సంతోష్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆయుధ పూజలో ఎస్పీ గౌష్ ఆలం, అదనపు ఎస్పీలు

వైభవంగా దసరా వేడుకలు

- రావణుడి ప్రతిమల దహనం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- సందడిగా మారిన గ్రామాలు

ములుగురూరల్/గోవిందరావుపేట/తాడ్వాయి, అక్టోబర్ 24: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన దసరా పండుగను ములుగు జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. కుటుంబ సమేతంగా సోమవారం ఉదయాన్నే ఆలయాలకు చేరుకొని పూజలు చేశారు. అనంతరం ఇంట్లో విందు భోజనలు చేసి బంధువులకు మిత్రులకు స్వీట్లు పంపిణీ చేశారు. పరస్పరం అలయ్ బలయ్‌తో దసరా శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఆయుధ పూజలు చేసి గ్రామ కూడలి రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించి, జమ్మి చెట్టు వద్ద పూజలు చేశారు. జిల్లా కేంద్రంలో బొడ్రాయి వద్ద బొట్టు, కంకణాలు అందించారు. సమీపంలోని జమ్మి చెట్టు వద్ద పూజలు చేశారు. పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అదేవిధంగా సాయంత్రం గ్రామస్తులు గ్రామశివారుకు వెళ్లి పాలపిట్టను వీక్షించారు.

ములుగురూరల్: ప్రతిమకు నిప్పంటిస్తున్న అతిథులు

అలరించిన రామ్‌లీల..

జిల్లా కేంద్రంలో ధర్మజాగరణ సమితి ఆధర్యంలో నిర్వహించిన రావణాసుర వధ(రామ్‌లీల) కార్యక్రమం ప్రజలను అలరించింది. కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఆధ్వర్యంలో సాధన స్కూల్ సమీపంలో నిర్వహించిన వేడుకలకు సుమారు 10వేల మంది హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రముఖ సామాజిక, సాహితివేత్త గిరిజా మోహన్‌బాబు, సీఐ మేకల రంజిత్‌కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, తాజుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజా మోహన్‌బాబు మాట్లాడుతూ.. ఇది వ్యక్తిలోని చెడును సంహరించి ప్రజలకు సందేశం ఇచ్చే గొప్ప కార్యక్రమం అన్నారు. విద్యార్థులు, యువత సన్మార్గంలో నడవాలని సీఐ రంజిత్‌కుమార్ సూచించారు. వేదికపై సాంస్కృతిక నృత్యాలు, మిమిక్రీ, జానపద నృత్యాలు, సినీ గేయాలు ప్రజలను అలరించాయి. అనంతరం ముఖ్య అతిథులు రావణాసుర ప్రతిమకు నిప్పంటించారు.

ములుగురూరల్: రావణ ప్రతిమ వద్ద ముఖ్య అతిథులు, ధర్మజాగరణ సమితి సభ్యులు

'మహ్మద్ గౌస్‌పల్లి'లో కుల మతాలకు అతీతంగా వేడుకలు

ములుగురూరల్: మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లి గ్రామంలో దసరా వేడుకలు కుల, మతాలకు అతీతంగా జరిగాయి. గ్రామంలోని హిందూ ముస్లింలు కలిసి పండుగను జరుపుకొన్నారు. గ్రామ ఆచారం ప్రకారం ప్రతీ దసరా మాదిరిగానే సోమవారం పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ముస్లింల జెండాను హిందూ, ముస్లింలు కలిసి ఎత్తారు. అనంతరం బొడ్రాయి వద్ద సోరకాయ, సొప్పకట్టను కొట్టారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జెండాను ఎత్తుతున్న హిందూ, ముస్లింలు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం, అక్టోబర్ 24: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని మంగళవారం ఓడి బియ్యం కార్యక్రమం చేపట్టారు. నవరాత్రులు ముగించుకొని రాజరాజేశ్వరీ అలంకరణలో ఉన్న అమ్మవారికి మహిళలు పూజలు చేసి ఓడిబియ్యం నింపారు. తొలుత 50 మంది మహిళలు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన జరిపారు. స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ నిర్మాణ స్థలంలో చేపడుతున్న వేడుకల్లో ఈఏడాది 25వ వసంతోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేసి వేడుకలు జరిపారు. అర్చకులు రాధాకృష్ణ శర్మ, యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు వెలకుర్తి లక్ష్మణాచారి, ముక్కెర భిక్షపతి, పర్వతాల ప్రసాద్, గంజి రమేశ్, పర్వతాల అన్వేశ్, పున్నెం కిరణ్, పర్వతాల సతీశ్, ముక్కెర నరేశ్, మడిగల నరేశ్, సరికొప్పుల వెంకటేశ్వర్లు, రమేశ్, వీ రోహిత్, కోటేశ్వర్‌రావు, భరత్‌రెడ్డి, సాయి, బ్రహ్మచారి, ఆర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, లక్ష్మీనర్సాపురంలోని నాగులమ్మ గుడి, మంగపేట ఉమాచంద్రశేఖరస్వామి ఆలయం, కమలాపురం, బోరునర్సాపురం, చెరుపల్లి, రాజుపేటల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఏటూరునాగారం: దుర్గాదేవి పూజలో పాల్గొన్న మహిళలు, మంగపేట: మహంకాళి అవతారంలో అమ్మవారు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

ఏటూరునాగారం, అక్టోబర్ 24: మండల కేంద్రంలోని మానసపల్లిలో కాంగ్రెస్‌కు చెందిన సుమారు 100 మంది మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఖాజా పాషా, మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు హాజరై వారికి కండువా కప్పి పార్టీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. అర్హులందరికీ గృహలక్ష్మీ పథకం వర్తిస్తుందని, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, నాయకులు ఎండీ వలిబాబా, కనుకుంట్ల రఘు, ఖలీల్, గండపెల్లి నర్సయ్య, చిప్ప నాగరాజు, ఎర్రల సారయ్య, దడిగ లక్ష్మణ్, మెరుగు వెంకటేశ్వర్లు, పర్వతాల ఎల్లయ్య పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్‌కు చెందిన నెగరకంటి పెద్ద నర్సయ్య, రమణ, స్వరూప, సారమ్మ, పెండ్యాల పద్మ, దేపాక నర్సయ్య, సంధ్య, నగేశ్, సౌందర్య, సులోచన, సుగుణ, కల్యాణి, సూరమ్మ, బానమ్మ, యశోద, స్వామి, కుమ్మరి సారయ్య, రఘుబాబు, సరిత, లావణ్య, నాగకన్య బీఆర్ఎస్‌లో చేరారు.


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మీనర్సింహారావు

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం (నూగూరు) అక్టోబర్ 24 : అసాంఘిక శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం ఎస్సై రేఖా అశోక్ అన్నారు. మంగళవారం సూరవీడు కాలనీ గ్రామంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా పోలీసులకు వివరిస్తే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

వెంకటాపురం (నూగూరు): గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు : ఎస్సై

వాజేడు: మండలంలోని మొరుమురు జీపీ పరిధి బోల్లారం గ్రామంలో మంగళవారం ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు సీఆర్పీఎఫ్ పోలీసులతో కలసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామంలోకి ఎవరైనా అపరచిత వ్యక్తులు వస్తే ఆశ్రయం ఇవ్వొద్దని, తమకు సమచారం అందించాలని సూచించారు. యువత సన్మార్గంలో నడవాలని, సంఘ విద్రోహ శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ జీ కంపెనీ(డీఎస్పీ) అసిస్టెంట్ కమాండెంట్ అనిస్, పోలీసులు పాల్గొన్నారు.